## జీఎస్టీ సంస్కరణలతో కోట్లాది మందికి లబ్ధి

**- రాయదుర్గం ర్యాలీలో ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు**



**రాయదుర్గం, సూర్య వాస్తవం అక్టోబర్ 13 :** కేంద్రంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన జీఎస్టీ సంస్కరణల ద్వారా కోట్లాదిమందికి లబ్ధి చేకూరుతోందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు వెల్లడించారు. కార్మిక శాఖ ఆధ్వర్యంలో సోమవారం రాయదుర్గం పట్టణంలో నిర్వహించిన "సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్" అవగాహన బైక్ ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలవ మాట్లాడుతూ... జీఎస్టీ సంస్కరణల ద్వారా ఏటా దేశంలోని ప్రజానీకానికి సుమారు రూ.2 లక్షల కోట్ల సొమ్ము ఆదా అవుతోందని వివరించారు. ఈ విషయాన్ని అన్ని వర్గాలకు తెలియజేయవలసిన బాధ్యత కూటమి ప్రభుత్వంలోని పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, ప్రభుత్వ అధికారులకు ఉందని ఆయన గుర్తు చేశారు. ప్రజలకు అవగాహన కల్పించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు, అట్లాగే వ్యాపారస్తులు, పారిశ్రామికవేత్తలు, రాజకీయ పార్టీల కూటమి నాయకులు కార్యకర్తలు, ప్రజలు, రైతులు, ముఖ్యంగా మహిళలు అందరూ పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారన్నారు. రాయదుర్గం నియోజకవర్గంలో ఇప్పటికే "సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్" అంశాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు మూడు కార్యక్రమాలను నిర్వహించామన్నారు. జిల్లా కలెక్టర్ ఆనంద్ కూడా ఇటీవలే రాయదుర్గం వచ్చి అవగాహన కల్పించారన్నారు. ఈనెల 16న కర్నూలులో "సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్" పేరుతో గొప్ప బహిరంగ సభను నిర్వహించబోతున్నామన్నారు. అందులో స్వయంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాల్గొనబోతున్నారనీ తెలియజేశారు. అన్ని వర్గాల ప్రజలు ఉపయోగించే నిత్యవసర వస్తువులతో పాటు తినుబండారాలు, టీవీలు, ఫ్రిడ్జ్, కార్లు, ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్స్ వస్తువులు, వ్యవసాయ పరికరాలు తదితరాలు తగ్గింపు ధరలకే ప్రజలకు అందుబాటులోకి వచ్చాయన్నారు. సాధారణంగా ఎప్పుడు పెరిగే రేట్లు ఈసారి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వం లో తగ్గడం ప్రతి ఒక్కరూ గమనిస్తున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా ప్రయోజనకరమైన కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తున్నందున వాటిని భారీ ఎత్తున ప్రజల్లోకి తీసుకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గాజుల వెంకటేశులు, పురుషోత్తం, బండి భారతి,పూజారి తిప్పయ్య,వై.వెంకటేశులు, నాయకులు తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కృష్ణ దేవరాయల జయంతిని అధికారికంగా నిర్వహించాలి



**గోరంట్ల, సూర్య వాస్తవం, అక్టోబర్ 13 :** శ్రీ కృష్ణ దేవరాయల జయంతిని, వర్ధంతిని అధికారికంగా నిర్వహించాలని గోరంట్ల మండలంలోని బలిజ సంఘం నాయకులు సోమవారం తహసిల్దార్ మారుతి కి వినతిపత్రం సమర్పించారు,తెలుగు సంస్కృతి, సాహిత్యం, కళలు, విద్యా రంగాలలో అపార కీర్తి తెచ్చిన మహానుభావుడు శ్రీ కృష్ణదేవరాయ దేశానికి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవానికి ప్రతీకగా నిలిచారనీ,ఆయన పాలనలో ప్రజలకు శాంతి, సమృద్ధి, విద్య, వైద్యం, కళలకు విలువ లభించాయి. వేల చెరువులను, తటాకాలను, గుళ్లను గోపురాలను నిర్మించిన దక్షిణాది భారతదేశాన్ని ఏకఛత్రాధిపత్యంగా పాలించిన మహానుభావుడన్నారు, అటువంటి మహానుభావుడి జయంతిని మరియు వారి వర్ధంతి రోజును ప్రతి సంవత్సరం అధికారికంగా నిర్వహించడం ద్వారా యువతకు స్ఫూర్తి నీ కొనసాగించాలన్నారు, ఈ కార్యక్రమాన్ని మండల స్థాయిలోనే కాక జిల్లా స్థాయిలోనూ మరియు రాష్ట్ర స్థాయిలో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించాలన్నారు, రాష్ట్ర హస్తకళల డైరెక్టర్ సోమశేఖర్, జనసేన మండల కార్యదర్శి సంతోష్ కుమార్,నరేంద్ర రాయల్, బాలాజీ, బీరే వేణుగోపాల్, గంగాధర్,లక్ష్మీ నారాయణ,రమేష్,హరి, కిషోర్ రాయల్ తో పాటు బలిజ సంఘం నేతలు,కులస్తులు పాల్గొన్నారు.

# సమయపాలన పాటించని పోస్ట్ ఆఫీస్ సిబ్బంది

## - ఖాతాదారులు తీవ్ర అవస్థలు

**అనంతపురం టౌన్ - సూర్య వాస్తవం, అక్టోబర్ 13:** ప్రభుత్వ ఉద్యోగులు సమయపాలన పాటించి ప్రజలకు పారదర్శకంగా సేవలు అందించాల్సిన సిబ్బంది కొందరు సమయపాలన పాటించక సామాన్యులకు ఇబ్బందులకు గురి చేస్తున్నారు.విధుల్లో ఉద్యోగులు, సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఉన్నతధికారులు చెబుతున్న కొందరి తీరు మాత్రం మారటం లేదు అసలు వివరాల్లోకి వెళితే.....అనంతపురంలోని స్థానిక పాతూరు పోస్ట్ ఆఫీస్ ఖాతాదారులకు, పెన్షనర్స్ అవస్థలు తప్పడం లేదు.సిబ్బంది సమయపాలన పాటించక పోవడంతో.. ఖాతాదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.సోమవారం నాడు ఉదయం 11 గంటలు అవుతున్నా అధికారులు, కార్యాలయం సిబ్బంది ఎవరు కూడా విధులకు హాజరు కాకపోవడం శోచనీయం. ప్రజలు వివిధ పనుల నిమిత్తం గంటలకొద్ది వేచి చూస్తూ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఖాతాదారులు ఉదయం నుంచే పోస్ట్ ఆఫీస్ ముందు క్యూ కడుతున్నారు. ఉదయం సమయంలో పోస్ట్ ఆఫీస్ తలుపులు తెరిచిన సిబ్బంది ఇష్టారీతిన విధులకు హాజరవుతున్నారని ఖాతాదారుల వాపోతున్నారు. పోస్ట్ ఆఫీస్ సిబ్బంది సమయపాలన లోపం వల్ల తమ పనులు చేసుకోలేక, కార్యాలయాల వద్ద గంటల తరబడి ఎదురుచూడాల్సి వస్తుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఉన్నతాధికారులు ఈ సమస్యలను పరిష్కరించి, అధికారులు సమయపాలన పాటించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.





# వెలగని వీధి దీపాలు

- అంధకారంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి రోడ్డు...
- రాత్రయ్యిందంటే కుర్రకారు ఇష్టానుసారం....!
- అటుగా వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్న సామాన్యులు

**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం, అక్టోబర్ 13:** నగరంలో వీధి దీపాల నిర్వహణ అస్తవ్యస్తంగా మారింద...? అధికారుల పర్యవేక్షణ లేక పలు ప్రాంతాల్లో సమస్య జఠిలమై వీధుల్లో చీకట్లు కమ్ముకుంటున్నాయ...? అసలు వివరాల్లోకి వెళితే...... అనంతపురం నగరంలోనీ స్థానిక ఆర్టీవో ఆఫీస్ నుండి కె ఎస్ ఎన్ కళాశాల, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వెళ్ళే రోడ్డులో సాయంత్రమైదంటే రోడ్లన్నీ చిమ్మచీకట్లతో కమ్ముకుంటున్నాయి. వాహనాల లైట్ల వెలుతురులో పాదచారులు రోడ్డు దాటుతుండగా.. అరకొరగా ఉన్న వెలుతురుల మధ్య వాహనదారులు భయం భయంగా గమ్యాలకు చేరుకుంటున్నారు.ప్రధాన వీధుల వెంబడి ఇంత అధ్వానమైన స్థితి ఉన్నా అధికారులు నిత్యం ఇదే రోడ్లపై తిరుగాడుతున్న పట్టింపు లేకపోవడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇది ఇలా ఉంటే... చీకటి పడితే చాలు కుర్ర కారు చుట్టాపట్టలేసుకొని అక్కడ అడ్డగా మార్చుకున్నారని స్థానికులు వాపోతున్నారు. అంతేకాకుండా కొందరు వ్యక్తులు బహిరంగ ప్రదేశాలలో మద్యం తాగడం, అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించడం వంటివి చేస్తూ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు.వీధి దీపాలు వెలుగడం లేదనే విషయం ఉన్నతాధికారులకు తెలిసినా కిందిస్థాయి సిబ్బందిని ముందుకు నడిపించడంలో విఫలమవుతున్నారనీ ప్రజలు విమర్శి స్తున్నారు.





## విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి

# ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

**- జిల్లా కలెక్టర్ ఏ.శ్యాం ప్రసాద్**

**పుట్టపర్తి, సూర్య వాస్తవం, అక్టోబర్ 13:** విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని... ఇందులో భాగంగా వారి అభివృద్ధికి అనేక పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందని జిల్లా కలెక్టర్ ఏ.శ్యాం ప్రసాద్ తెలిపారు,సోమవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగిన పీజిఆర్ఎస్ కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతులు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో... డిగ్రీ , బిటెక్ ఉన్నత చదువు చదువుకొనే ఇద్దరు విభిన్న పతిభావ0తులకు 2 లాప్ టాప్ లు, 10 మంది బధిరులకు 10 టచ్ ఫోన్ లు, ఒక దివ్యాంగురాలికి వీల్ ఛైర్ లను కలెక్టరు చేతుల మీదుగా అందజేశారు. ప్రభుత్వం అందిస్తున్న పరికరాలను ఉపయోగించుకొని వారు మరింత ఉన్నతంగా రాణించాలని కలెక్టర్ ఆకాంక్షించారు,ఈ కార్యక్రమంలో ఇంచార్జి డిఆర్ఓ సూర్యనారాయణ రెడ్డి, ఆర్డిఓ సువర్ణ, విభిన్న పతిభావ0తులు మరియు వయోవృదుల సహాయ స0స్థ సహాయ సంచాలకులు, జిలామేనేజరు జి.అర్చన, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



